క్లుప్తంగా

విద్యార్థులకు బహుమతుల ప్రదానం


విద్యార్థులకు బహుమతులు అందజేసిన యువకులు

కందుకూరు: మండల పరిధిలోని ఆకులమైలారం పాఠశాలలో గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని గురువారం క్రీడా పోటీల్లో రాణించిన విద్యార్థులకు విశ్వకర్మ సంఘం నాయకుడు తల్లోజు వెంకటేశ్‌చారి బహుమతులు అందించారు. అనంతరం అతనిని పలువురు నాయకులు అతనిని సన్మానించారు. ఈ కార్యక్రమంలో నాయకులు యాదగిరి, శ్రీకాంత్, ప్రకాశ్, నర్సింహులు, రమేశ్, మహేశ్, గణేశ్, చెన్నయ్య, వెంకటయ్య, చిట్టు, రామ్, పి.రమేశ్ పాల్గొన్నారు.

శంకరయ్య సేవలు చిరస్మరణీయం

కడ్తాల్: మండలంలో గీత కార్మికుల సమస్యల పరిష్కారానికి దివంగత అయిళ్ల శంకరయ్యగౌడ్ చేసిన సేవలు చిరస్మరణీయమని పలువురు నాయకులు, ప్రజాప్రతినిధులు కొనియాడారు. గురువారం మండల పరిధిలోని మైసిగండి గ్రామంలో అయిళ్ల శంకరయ్యగౌడ్ వర్ధంతిని ఘనంగా జరిపారు. ఈ సందర్భంగా అయిళ్ల శంకరయ్యఘాట్ వద్ద పలువురు నాయకులు, ప్రజాప్రతినిధులు ఆయన చిత్రపటానికి నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో పీసీసీ సభ్యుడు శ్రీనివాస్‌గౌడ్, జెడ్పీటీసీ దశరథ్‌నాయక్, సింగిల్‌విండో చైర్మన్ వెంకటేశ్‌గుప్త, మాజీ జెడ్పీటీసీ శ్రీనివాస్‌రెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ లాయక్‌అలీ, టీఆర్ఎస్ మండల అధ్యక్షుడు పరమేశ్, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు యాట నర్సింహ, సర్పంచ్‌లు లక్ష్మీనర్సింహారెడ్డి, వెంకటేశ్వర్లు గౌడ్, తులసీరాం, ఎంపీటీసీ శ్రీనివాస్‌రెడ్డి, జయప్రకాశ్‌జైన్, నాయకులు హిరాసింగ్, జవహర్, పుల్లయ్య ,శ్రీను, కృష్ణ, ఉన్నారు.

పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత

వైస్ ఎంపీపీ ఆనంద్


మొక్క నాటుతున్న ఆనంద్ తదితరులు

కడ్తాల్: పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత అని వైస్ ఎంపీపీ ఆనంద్ అన్నారు. గురువారం మండల కేంద్రంలో స్థానిక నాయకులతో కలిసి మొక్కలు నాటే కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం మండల పరిధిలోని కొండ్రిగానిబోడ్‌తండా, పెద్దావేములోనిబావి తండాలో పర్యటించి మహిళలకు, వృద్ధులకు దుప్పట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు లక్ష్మన్, వెంకటేశ్, జగత్‌రెడ్డి, భూపాల్, నరేశ్, వినయ్, గణేశ్, సైదులు, నర్సింహ తదితరులు పాల్గొన్నారు.

ఆలయ కమిటీ చైర్మన్‌గా కృష్ణ

ఇబ్రహీంపట్నం రూరల్: పోచారం లక్ష్మీనరసింహ స్వామి దేవాలయ కమిటీ చైర్మన్‌గా గొరిగే కృష్ణ నియమితులయ్యారు. ఈమేరకు గురువారం దేవాదాయ ధర్మాదాయ శాఖ అధికారులు ఉత్తర్వులు జారీ చేశారు. చైర్మన్‌గా తెలంగాణ ఉద్యమకారుడు, టీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు కృష్ణ, డైరెక్టర్లుగాజంగయ్య, ఇబ్రహీం, రవీందర్‌రెడ్డి, అనితను నియమించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా గొరిగే కృష్ణ మాట్లాడుతూ.. నాపై నమ్మకంతో పదవి అప్పగించిన ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డి, ఎంపీపీ కృపేశ్‌కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. రాబోయే రోజుల్లో గ్రామానికి, దేవాలయానికి మంచి పేరు తీసుకొస్తానన్నారు. పురాతన దేవాలయం లక్ష్మీనరసింహస్వామి గుడి పునఃనిర్మాణానికి కృషి చేస్తానన్నారు.

క్రీడా స్టేడియాలు నిర్మించాలి

పీసీసీ సభ్యుడు శ్రీనివాస్‌గౌడ్

కడ్తాల్: మండల కేంద్రాల్లో క్రీడా స్టేడియాలు నిర్మించాలని పీసీసీ సభ్యుడు శ్రీనివాస్‌గౌడ్ ప్రభుత్వాన్ని కోరారు. మండల పరిధిలోని మైసిగండిలో ఈనెల 18న ప్రారంభమైన క్రికెట్ పోటీలు గురువారం ముగిశాయి. ఈ మేరకు నిర్వహించిన బహుమతి ప్రదానోత్సవ కార్యక్రమానికి ఆయన హాజరై.. విజేతగా నిలిచిన జోష్ డ్రాగన్ జట్టుకు రూ.30 వేలు, షీల్డ్ అందజేశారు. రన్నరప్‌గా నిలిచిన సర్దార్ స్ట్రైకర్ జట్టుకు వార్డుసభ్యులు జవహర్‌లాల్ రూ.20 వేలు, షీల్డ్ అందజేశారు.అదే విధంగా గ్రౌండ్ మెనేజ్‌మెంట్ కోసం గ్రామ సర్పంచ్ తులసీరాం రూ.25వేలు అందజేశా రు. స్థానిక నాయకులు, క్రీడాకారులు పాల్గొన్నారు.

కూరగాయల ధరలు

వనస్థలిపురం: సరూర్‌నగర్ / వనస్థలిపురం రైతు బజార్లలో వివిధ కూరగాయల ధరలు ఈ విధంగా ఉన్నాయి. టమాట కిలో రూ. 15, వంకాయ 23, బెండ 55, పచ్చి మిర్చి 40, కాకర 32, బీర 45, క్యాబేజి 9, ఫ్రెంచిబీన్స్ 40, క్యారెట్ 23, దొండ 23–37, చిక్కుడు 50, గోకర 40, బీట్‌రూట్ 18, క్యాప్సికం 45, ఆలు 23, దోస 28, సొర 13, పొట్ల 13, ఉల్లి 22, చామగడ్డ 70 ప్రకారం ధర పలుకుతున్నాయి. ఈ ధరలు శుక్రవారం ఉదయం 9 గంటల వరకు మాత్రమే అమలులో ఉంటాయి.


మహేశ్వరం కోర్టు ఎదుట గణతంత్ర వేడుకలో పాల్గొన్న న్యాయమూర్తి ఫర్వీన్ కౌసర్


మీర్‌పేట: కార్పొరేషన్ కార్యాలయం వద్ద గణతంత్ర వేడుకల్లో పాల్గొన్న కమిషనర్ నాగేశ్వర్, మేయర్ దుర్గ, డిప్యూటీ మేయర్ తీగల విక్రంరెడ్డి, కార్పొరేటర్లు


మీర్‌పేట మందమల్లమ్మ చౌరస్తా వద్ద పాల్గొన్న డీసీసీ అధ్యక్షుడు నర్సింహారెడ్డి


బడంగ్‌పేట్: లార్డ్స్ స్కూల్ విద్యార్థుల విన్యాసాలు

ఘనంగా

గణతంత్ర వేడుకలు

మహేశ్వరం నియోజకవర్గ వ్యాప్తంగా గురువారం గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలలు, పలుచోట్ల అధికారులు, ఉపాధ్యాయులు, పలువురు నేతలు జాతీయ జెండాను ఆవిష్కరించి గౌరవవందనం చేసి దేశభక్తిని చాటారు. ఈ సందర్భంగా చిన్నారులు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు ఎంతగానో అలరించాయి.

– సాక్షి, నెట్‌వర్క్


హుడాకాంప్లెక్స్: జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద త్రివేణి పాఠశాల విద్యార్థుల నృత్య ప్రదర్శన


హుడాకాంప్లెక్స్: సరూర్‌నగర్ బొమ్మనగండి స్కూల్‌లో చిన్నారికి జాతీయ జెండాను పెడుతున్న కార్పొరేటర్ శ్రీవాణి


మీర్‌పేట: బాలాపూర్ ఆసుపత్రి ఆవరణలో గణతంత్ర వేడుకల్లో పాల్గొన్న జిల్లా ఉప వైద్యాధికారి గీత


కందుకూరు ఆర్డీఓ కార్యాలయం వద్ద జెండాకు గౌరవవందనం చేస్తున్న చేస్తున్న ఆర్డీఓ సూరజ్‌కుమార్


తుక్కుగూడ: శ్రీనగర్‌లో గణతంత్ర వేడుకల్లో పాల్గొన్న మాజీ హోంశాఖ మంత్రి దేవేందర్‌గౌడ్


మహేశ్వరం ఎంపీడీఓ కార్యాలయం వద్ద వేడుకల్లో పాల్గొన్న ఎంపీపీ కొరుపోలు రఘుమారెడ్డి, తదితరులు


మీర్‌పేటలో పారిశుద్ధ్య సిబ్బందిని సత్కరించిన కార్పొరేటర్ హరినాథ్‌రెడ్డి


పహాడీషరీఫ్: కొత్తపేట్ బస్తీ దవాఖానా వద్ద..


బడంగ్‌పేట్: కార్పొరేషన్ ఎదుట జాతీయ జెండా ఎగురవేసి గౌరవవందనం చేస్తున్న మేయర్, అధికారులు, కార్పొరేటర్లు

ఆధ్యాత్మికతతో మానసిక ప్రశాంతత

మంత్రి సబితారెడ్డి

బడంగ్‌పేట్: ఆధ్యాత్మిక కార్యక్రమాలతో ఎంతో ప్రశాంతత ఉంటుందని మంత్రి సబితారెడ్డి అన్నారు. బడంగ్‌పేట కార్పొరేషన్ పరిధిలోని అల్మాస్‌గూడ తిరుమల్‌నగర్‌లో 26వ డివిజన్‌లోని సాయిబాబా మందిరం పునఃనిర్మాణం పనులకు మంత్రి ముఖ్య అతిథిగా విచ్చేసి గురువారం పనులను ప్రారంభించారు. అనంతరం ఆలయంలో నిర్వహించిన పూజలో పాల్గొన్నారు. ప్రతిఒక్కరూ దైవభక్తిని అలవర్చుకోవాలని మంత్రి సూచించారు. ఈ కార్యక్రమంలో బడంగ్‌పేట బీఆర్ఎస్ కార్పొరేషన్ అధ్యక్షుడు రామిడి రాంరెడ్డి, మీర్‌పేట్ కార్పొరేషన్ డిప్యూటీ మేయర్ తీగల విక్రంరెడ్డి, బడంగ్‌పేట కార్పొరేటర్లు బోయపల్లి దీపికరెడ్డి, ఏనుగు రాంరెడ్డి, సంరెడ్డి స్వప్న వెంకట్‌రెడ్డి, సూర్ణగంటి అర్జున్, ఆలయ కమిటీ సభ్యులు పుల్లారెడ్డి, లాల్‌నాయక్, రమేశ్, కాలనీవాసులు పాల్గొన్నారు.


సాయిబాబా ఆలయ పునఃనిర్మాణానికి శంకుస్థాపన చేస్తున్న మంత్రి సబితారెడ్డి

పేదల ఆరోగ్యానికి పెద్దపీట

హుడాకాంప్లెక్స్: పేదల ఆరోగ్యానికి ముఖ్యమంత్రి కేసీఆర్ పెద్దపీట వేస్తున్నారని మంత్రి సబితారెడ్డి అన్నారు. సరూర్‌నగర్‌కు చెందిన గౌలికర్ రత్నమ్మ తీవ్ర అనారోగ్యంతో బాధపడుతూ నిమ్స్ ఆసుపత్రిలో చేరింది. ఆమె వైద్య ఖర్చుల నిమిత్తం రూ.5 లక్షల అవసరం కాగా, సీఎంఆర్ఎఫ్‌కు దరఖాస్తు చేసుకుంది. ఈ మేరకు మంత్రి సబిత వైద్య ఖర్చులకుగాను రూ.2.50 లక్షల ఎల్‌ఓసీని గురువారం కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి మురుకుంట్ల అరవింద్‌శర్మ, మీర్‌పేట డిప్యూటీ మేయర్ తీగల విక్రంరెడ్డి, నాయకులు నేలకొండ శ్రీనివాస్‌రెడ్డి, శ్రీమన్నారాయణ, పెంబర్తి శ్రీనివాస్ పాల్గొన్నారు.

‘హాత్ సే హాత్’ విజయవంతం చేయాలి

- కాంగ్రెస్ పార్టీ మహేశ్వరం నియోజకవర్గ సీనియర్ నాయకుడు దేవ భాస్కర్‌రెడ్డి
- కరపత్రాలు ఆవిష్కరణ

మహేశ్వరం: రాష్ట్ర వ్యాప్తంగా పీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి చేపట్టిన హాత్ సే హాత్ భారత్ జోడో యాత్రను విజయవంతం చేయాలని నియోజకవర్గం కాంగ్రెస్ సీనియర్ నాయకుడు దేప భాస్కర్‌రెడ్డి పిలుపునిచ్చారు. గురువారం మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి జోడో యాత్రకు సంబంధించిన కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పీసీసీ రాష్ట్ర అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి చేపట్టబోయే హాత్ సే హాత్ జోడో పాదయాత్రలో ప్రతిఒక్కరూ పాల్గొని విజయవంతం చేయాలన్నారు. యాత్రలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు ఇంటింటికీ వెళ్లి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చేస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలు, వైఫల్యాలను ప్రజలకు తెలియజేసి చైతన్యవంతం చేయాలన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలో జరిగిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజలకు తెలియజేస్తామన్నారు. మహేశ్వరం నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీకి పూర్వవైభవం తీసుకొస్తామన్నారు. దేశంలో రాహుల్‌గాంధీ భారత్ జోడో యాత్రతో కేంద్రంలో కాంగ్రెస్ అధికారంలోకి, రాష్ట్రంలో రేవంత్ రెడ్డి పాదయాత్రతో తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కాకి ఈశ్వర్ ముదిరాజ్, పార్టీ సీనియర్ నాయకులు జానకి రామ్, పంతంగి రాము గౌడ్, దశరథ్‌నాయక్, చేపంగి ప్రవీణ్, నేనావత్ రాజు నాయక్, మంత్రి అంజయ్య, మోహన్, యాదగిరి, ఆనంద్‌రెడ్డి, గల్ల శ్రీకాంత్, లక్ష్మణ్, ప్రసాద్, ఇమ్మడి ప్రవీణ్, శ్రీకాంత్, రాజు, పలువురు పాల్గొన్నారు.


జోడో పాదయాత్ర కరపత్రాలను ఆవిష్కరిస్తున్న భాస్కర్‌రెడ్డి తదితరులు

ఆరోగ్యమే మహాభాగ్యం


రోగులకు మందులను అందజేస్తున్న అబ్దుల్ సుభాన్ ఖాన్ తదితరులు

పహాడీషరీఫ్: ఆరోగ్యం పట్ల ప్రతిఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని, ఆరోగ్యమే మహాభాగ్యమని ముంతాజ్ కాలేజీ విశ్రాంత సూపరింటెండెంట్ అబ్దుల్ సుభాన్‌ఖాన్ అన్నారు. జల్‌పల్లి కమాన్ ప్రాంతంలోని డాక్టర్ అహ్మద్ అశ్రఫ్ మెమోరియల్ యునాని స్పెషాలిటీ ట్రీట్‌మెంట్ సెంటర్ ఫర్ పెరాలసిస్ (పాలీజ్) ఆసుపత్రి ఆధ్వర్యంలో గురువారం ఉచిత యునాని వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా స్థానికంగా 200 మందికి పైగా వైద్య సేవలు పొందారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. చిన్న చిన్న జాగ్రత్తలు తీసుకోవడం ద్వారా పక్షవాతాన్ని దరి చేరకుండా చేయవచ్చునన్నారు. సరైన వ్యాయామంతో పాటు పౌష్టికాహారాన్ని తీసుకోవాలన్నారు. అనంతరం రోగులకు ఉచితంగా మందులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి డైరెక్టర్ డాక్టర్ అఫ్షాన్ జబీన్ అశ్రఫ్, జల్‌పల్లి కౌన్సిలర్ బుడుమాల యాదగిరి, ఆర్ఎంఓ డాక్టర్ ఫజల్ మోసిన్‌ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

స్వచ్ఛంద సంస్థల సేవలు అభినందనీయం

కడ్తాల్: స్వచ్ఛంద సంస్థలు అందిస్తున్న సేవలు అభినందనీయమని ఎంపీపీ కమ్లీమోత్యానాయక్, జెడ్పీటీసీ దశరథ్‌నాయక్ అన్నారు. మండల పరిధిలోని కర్కల్‌పహాడ్ ప్రాథమికోన్నత పాఠశాలలో క్రిస్టొలైన్ సిలికా సాండర్స్ నిర్వాహకులు మల్లయ్య, మల్లికార్జున బిల్డింగ్ మెటీరియల్ నిర్వాహకులు పట్నం మహేశ్.. పాఠశాల, అంగన్‌వాడీ విద్యార్థుల సౌకర్యార్థం ఏర్పాటు చేసిన మినరల్ డ్రింకింగ్ వాటర్ ప్లాంట్‌ను గురువారం వారు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ నాగమణి, ఎంపీటీసీ లచ్చిరామ్‌నాయక్, టీఆర్ఎస్ మండల అధ్యక్షుడు పరమేశ్, నాయకులు వెంకోబా, మోత్యానాయక్, యాదయ్య, రమేశ్, ఉపాధ్యాయులు ఉన్నారు.


వాటర్ ప్లాంట్‌ను ప్రారంభిస్తున్న ఎంపీపీ కమ్లీ

రైతుబంధుతో కష్టాలు దూరం

బీఆర్ఎస్ యువనేత ప్రశాంత్‌కుమార్‌రెడ్డి

యాచారం: రైతుల కష్టాలు తీర్చడం కోసమే కేసీఆర్ సర్కార్ ఉచిత విద్యుత్, రైతుబంధు, రైతుబీమా వంటి పథకాలు అమలుచేస్తుందని బీఆర్ఎస్ రాష్ట్ర నేత మంచిరెడ్డి ప్రశాంత్‌కుమార్‌రెడ్డి అన్నారు. ప్రగతి నివేదన పాదయాత్రలో భాగంగా ఐదో రోజు గురువారం తమ్మలోనిగూడెం, మాల్ గ్రామాల్లో పాదయాత్ర నిర్వహించారు. ప్రజా సమస్యలు అడిగి తెలుసుకున్నారు. యువతకు క్రికెట్ కిట్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ సభ్యురాలు జంగమ్మ, బీఆర్ఎస్ మండల అధ్యక్ష, కార్యదర్శులు రమేష్‌గౌడ్, భాషా, తమ్మలోనిగూడ సర్పంచ్ సంతోష, నాయకులు పాల్గొన్నారు.

విద్యార్థుల శారీరక ఎదుగుదలకు క్రీడలు దోహదం

ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ నాగమల్లు

హుడాకాంప్లెక్స్: విద్యార్థుల శారీరక, మానసిక ఎదుగుదలకు క్రీడలు ఎంతో దోహదపడతాయని ఎల్‌బీనగర్ ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ అజంపల్లి నాగమల్లు అన్నారు. ఎల్‌బీనగర్ పరిధిలోని భాష్యం విద్యాసంస్థల్లో విద్యార్థిని, విద్యార్థులకు రెండు రోజుల పాటు క్రీడా పోటీలను సరూర్‌నగర్‌లోని ఇండోర్ స్టేడియంలో నిర్వహించారు. ఈ పోటీలకు ముఖ్య అతిథులుగా సీఐ నాగమల్లు, పాఠశాల ఈఓ చైతన్య, జేడీఓ అంకమ్మరావులు హాజరై క్రీడల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థినీ, విద్యార్థులకు బహుమతులను అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో కూడా రాణించాలన్నారు. క్రీడలతో కూడా మంచి గుర్తింపు వస్తుందన్నారు. అనంతరం ఆర్కేపురం బ్రాంచి ప్రిన్సిపాల్ అప్పారావు మాట్లాడుతూ ఈ పోటీలలో ఆర్కేపురం, దిల్‌సుఖ్‌నగర్, అత్తాపూర్ బ్రాంచిల విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో వివిధ బ్రాంచీల ప్రిన్సిపాల్స్ పల్లవి, సుజాత, స్వర్ణ, సునీత, అయూబ్‌బాషా తదితరులు పాల్గొన్నారు.


క్రీడా పోటీల్లో పాల్గొన్న ట్రాఫిక్ సీఐ నాగమల్లు